## కామెడీ కథ

**(నేడు వస్తున్న అనేక ఫ్యాక్షన్ సినిమాలపై పేరడీగా అల్లిన కథ యిది. చదివి ఎంజాయ్ చెయ్యండి. కేవలం సరదా కోసం కాస్సేపు హాయిగా నవ్వించాలని చేసిన ప్రయత్నమే తప్ప ఎవ్వర్నీ కించపరచాలనే ఉద్దేశ్యం ఈ రచయితకు ఎంత మాత్రమూ లేదని మనవి)**

# అప్పలకొండ

*A Faction+Love Story of A Real Hero...!*

బజ్జీలమ్ముకునే అప్పలకొండ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌కి దగ్గరలో నిండుగా డ్రైనేజీ పారే మురికివాడలోని ఒక పూరిగుడిసెలో ఉంటాడు. అతని తల్లిదండ్రులెవరో ఎక్కడ నుంచి వచ్చాడో ఎవరికీ తెలీదు. ఒక్కగానొక్క చెల్లెలు కిరణ్మయి వుంది. ఆమె ఆంధ్రా మెడికల్ కాలేజీలో డాక్టరు కోర్సు చదువుతోంది. మూడు పూటలా బజ్జీల బండి మీద సంపాదించే డబ్బుతో చెల్లెల్ని కంటికి రెప్పలా చూసుకుంటూ ఆమే లోకంగా బ్రతుకుతున్నాడు అప్పలకొండ.

''అన్నయ్యా..నేనలా కాలేజీకి వెళ్ళొస్తాను'' ఖరీదైన దుస్తుల్లో అందంగా మెరిసిపోతూ కాలేజీకి తయారై అంది కిరణ్మయి.

''అలాగే తల్లీ వెళ్ళిరా..కారులోనే వెళ్ళమ్మా. కారు తాళాలు కలర్ టీవీ మీద పెట్టాను చూడు'' అన్నాడు అప్పలకొండ సోఫాలో నడుం వాలుస్తూ.

''రోజూ నాకు కారు ఎందుకులే అన్నయ్యా..సిటీ బస్సులున్నాయిగా''

''అలా అనకు చెల్లెమ్మా..నువ్వెప్పుడూ కారులోనే వెళ్ళాలి. కాలు కింద పెట్టకూడదు. ఆ కారు కొన్నది నీకోసమేనమ్మా..అన్నట్టు గంట గంటకూ నా సెల్‌కి ఫోన్ చెయ్యమ్మా. అసలే రోజులు బాగా లేవు. నీ సెల్‌ఫోన్ పట్టుకెళ్తున్నావు కదా..మర్చిపోకు.''

''సరే అన్నయ్యా. కానీ నీకేదో మీటింగ్ వున్నాదన్నావుకదా..కారు అవసరం లేదా నీకు. అందులోనూ యూనియన్ మీటింగ్ అన్నావు. పైగా నీవు లీడర్‌వి కూడానూ''

''ఇప్పుడు కాదులేమ్మా..సాయంత్రం వెళ్తాను. తెల్లవారే బజ్జీలమ్మడానికి వెళ్ళానుగా..కాస్త నీరసంగా వుంది. అంతగా అవసరం అయితే నా బుల్లెట్ మీద వెళ్తానులే''

''అయ్యో అన్నయ్యా..నీకు నీరసమా. ఎంత పని జరిగింది. పాపిష్టిదాన్ని కనిపెట్టలేకపోయాను. అయినా అన్నయ్యా నీవు నా కోసం పగలనక రేయనక ఎండనక వాననక బజ్జీలమ్ముకుంటూ కష్టపడిపోవడం చూడలేకపోతున్నా. ఇంద ఈ బాదం జ్యూస్ తాగు. వెంటనే నీరసం తగ్గిపోతుంది'' అంటూ ఫ్రిజ్‌లోంచి జ్యూస్ ఇచ్చింది కిరణ్మయి.

''అమ్మా చెల్లెమ్మా..నేనంటే నీకు ఎంత ప్రేమ''

''అన్నయ్యా..నిన్ను కాక ఇంక ఎవర్ని ప్రేమిస్తానన్నయ్యా''

''చెల్లెమ్మా''

''అన్నయ్యా''

ఇప్పుడు ఇక్కడొక పాట.

కిరణ్మయి: బజ్జీలమ్మి పెంచినావు బుజ్జి మా అన్నయ్యా

ఉల్లి బజ్జీలమ్మి మురిపించావు ముద్దుల ఓ అయ్యా!

అప్పలకొండ: చిల్లర డబ్బులు దాచాను చిన్నారి చెల్లెమ్మా

నీ పెళ్ళికని కూడబెట్టాను ముత్యాల మా యమ్మ!!

పాట పూర్తయ్యాక కౌగిల్లుంచి విడివడి చెల్లెలు కిరణ్మయి కారులో..ఆంధ్రా మెడికల్ కాలేజీకి..

ఆనక కాసేపు పోయాక అప్పలకొండ సరుకులు కొనడానికి బుల్లెట్ మీద పూర్ణా మార్కెట్‌కి.

★ ★ ★

మెడికల్ కాలేజీలో-

''ఏయ్ కిరణ్...ఏమిటే ఇంత ఆలస్యం? నీకోసం గంట నుంచి వెయిటింగ్ తెలుసా?'' కోటీశ్వరుడి గారాలపట్టి కీర్తన అంది.

''సారీ కీర్తనా..మా అన్నయ్యతో మాట్లాడుతూ వుంటే కాలం తెలియదు. కాస్త లేట్ అయింది'' అంది కిరణ్మయి.

''ఎప్పుడు చూసినా అన్నయ్య..అన్నయ్య అంటూంటావు ఎవరే మీ అన్నయ్య..ఏం పేరే..ఏం చేస్తుంటాడే'' కుతూహలంగా అడిగింది కీర్తన.

''స్టాప్..స్టాప్..ఒక్కసారే అన్ని ఆరాలా? మా అన్నయ్యంటే ఏంటనుకున్నావే. అన్నయ్యలకే అన్నయ్య. ఇలాంటి అన్నయ్య నాకు తప్ప మరెవరికీ లేని మహాగొప్ప అన్నయ్య'' తన్మయంగా అంది కిరణ్మయి.

''అబ్బో..అబ్బో'' కీర్తన మెచ్చుకోలుగా చూసింది.

''నిజం..మా అన్నయ్య పేరు అడిగావు కదూ..చెబుతాను విను. అప్పలకొండ'' కిరణ్మయి గర్వంగా చెప్పింది.

''అప్పలకొండా'' కీర్తన

''అవును..అప్పలకొండ'' కిరణ్మయి.

''ఆహా..ఎంత చక్కని పేరు. వాటే స్వీట్ నేమ్''

''ఒక్క పేరులోనే ఏం చేసేవు. అసలు మనిషిని చూస్తే మూర్ఛపోతావు, అంత అందగాడు మా అన్నయ్య''

''ఆహా..నాకొకసారి చూపించవే ప్లీజ్''

''అలాగేలేవే సాయంత్రం వెళ్దాం''

''అబ్బా అంతవరకూ ఆగాలా..ఇంతకీ మీ అన్నయ్య ఏం చేస్తుంటాడే''

''జగదాంబా సెంటర్‌లో ఓ మూల బజ్జీలమ్ముతుంటాడు''

''వ్వాట్. అంత పెద్ద సెంటర్లో ట్రాఫిక్‌లో బజ్జీలు అమ్ముతుంటాడా? వాట్ ఏ గ్రేట్ థింగ్. ఉద్యోగం దొరక్క ఎంతో నిరాశతో చాలామంది యువకులు నేరాలు ఘోరాలూ చేస్తూ అక్రమ మార్గంలో జీవితాలు నాశనం చేసుకుంటుంటే..మీ అన్నయ్య..రియల్లీ గ్రేట్ ఐ సే. నాకిప్పుడే ఈ క్షణమే తక్షణమే మీ అన్నయ్యని చూడాలనివుంది..పద..పద.

★ ★ ★

మురికివాడలో-

ఎప్పట్నుంచో అందరి ఇళ్ళలోకి దూరి రెండు పెద్ద పందికొక్కులు గత కొన్నాళ్ళుగా బీభత్సం చేస్తుండటంతో అంతా కలిసి అప్పలకొండకి తమ బాధలన్నీ చెప్పుకొని మొరపెట్టుకుంటే అప్పలకొండ వీరోచితంగా పోరాడి వల వేసి ఆ రెండింటినీ బంధించి చంపిపారేసాడు. ఆ సందర్భంగా మురికివాడ వాసులందరూ ఒక చోటచేరి అప్పలకొండని సంతోషంగా ఎత్తుకొని పెద్ద సంబరం చేయసాగారు. అదే ప్రాంతంలో వుంటూ చాన్నాళ్ళ నుండి అప్పలకొండని ప్రేమిస్తూ మౌనంగా ఆరాధిస్తున్న పిచ్చిమాలచ్చి



(సెకండ్
హీరోయిన్ అన్నమాట) వచ్చి ఓ పాట ఇలా అందుకున్నది.

పిచ్చిమాలచ్చి:- మురికివాడ కొచ్చినాడే,
మురిపెంగ మాకు దొరికినాడే
పిరికి వాడు కాని వాడే,
ఈ పిల్లబుగ్గ కొరికినాడే

కోరస్:- జుం జుం జుకోరి..జుబా జుబా..కొంగు చుట్టేకింగుకోబ్రా

జింజిరికిరి..జికిరి..జికిరి..జిలూ జిలూ అబ్రకదబ్రా ఆల్జీబ్రా

ఆ సంబరం చివరికొచ్చి అందరూ అరుపులతో కేరింతలతో నృత్యం చేస్తుండగా-

సరిగ్గా అదే సమయానికి కిరణ్మయి కీర్తనని తీసుకొని అక్కడకు అడుగుపెట్టింది. జాతరలో తప్పిపోయిన చిన్నపిల్లాడిలా ఎక్కడో దూరంగా పిచ్చి గంతులేస్తున్న అన్నయ్యని చూసి కేకేసి పిలిచింది.

''అన్నయ్యా..ఈమె పేరు కీర్తన..నాతో పాటు మెడిసిన్ చదువుతోంది'' అంటూ కీర్తనని అప్పలకొండకు పరిచయం చేసింది కిరణ్మయి.

''గ్లాడ్ టూ మీట్ యూ'' అన్నాడు అప్పలకొండ కీర్తనకి చేయిచ్చి

అప్పలకొండని తొలిసారి చూసీచూడగానే అతని అందానికి మైమరచిపోయి కళ్ళు తేలేసిన కీర్తన ఉలిక్కిపడి తర్వాత సిగ్గుపడి తను కూడా...

''వెరీ గ్లాడ్ టూ మీట్ యూ'' అంది చేయి ముందుకు చాపి. ఇద్దరూ ఆ చేతిని అలా చాలాసేపు గట్టిగా నొక్కుతూ ఉండిపోయారు.

'వాహ్..ఏమి సోయగం' అనుకున్నాడు మనసులో అప్పలకొండ.

'వారెవ్వా..ఎంత అందగాడు' అనుకుంది కీర్తన స్వగతంగా.

''ఏంటీ..ఇంకా చేతులు నొప్పిపుట్టడం లేదా..హి..హి..హి..'' అన్న కిరణ్మయి మాటలకు ఇద్దరూ తృళ్ళిపడి ఈ లోకంలోకి వచ్చి చేతులు విడిపించుకున్నారు.

''రండి..మా ఇంటికి వెళ్దాం'' అంటూ అప్పలకొండ కీర్తనని సాదరంగా ఆహ్వానిం

గూటూరి వెంకటేశ్వరరావు

చాడు.

''పదవే మా ఇల్లు చూద్దువుగాని'' అని కిర ణ్మయి కీర్తన చేయి పుచ్చుకుని తీసుకెళ్ళింది.

చుట్టూ కుళ్ళు కాలువలతో భయంకరమైన కంపు..అడుగేస్తే డ్రైనేజీ బురదలో కూరుకుపో యేంత అసహ్యంగా వుంది దారి. ఆ దారి వెంట రెండు సందులు తిరిగి ఓ పూరిగుడిసెలోకి చేరారు ముగ్గురూ.

''చెల్లెమ్మా..వాషింగ్‌మిషన్ పక్కన వున్న

## టాలెంట్‌కే పట్టం

**ఇప్పటి హీరోయిన్స్‌కి వ్యాంప్‌లకి తేడా ఉండడం లేదని అంతా విమర్శిస్తుంటారు. ఈ విమ ర్శని కొంతమంది తారలు అసలు పట్టించుకోరు. అందాలతార దియామీర్జా మాత్రం టాలెంట్‌కే ప్రాధాన్యత ఇవ్వాలంటోంది. ఎక్స్‌పోజింగ్ చేయడం తన అభిమతం కాదని చెప్పే దియా పాత్రల కోసం మితిమీరి నటించడం తనకి ఇష్టం లేదంటోంది. 'హీరోయిన్స్ నటనలో కొత్తదనం కావాలని ప్రేక్షకులు కోరుకుంటారు. రొటీన్ అంటే వాళ్ళెక్కువ ఇష్టపడరు. అందుకే తమ పరిధిలో ఆలోచిస్తూ హీరోయిన్స్ బాధ్యతాయుతంగా మెల గాలి' అని ఉద్బోధిస్తోంది. ఖాలిద్ మహ్మద్ కొత్త చిత్రం 'తేహజీబ్' చూస్తే గానీ ఈమె మాటలకి, నట నకి పొంతన ఏమైనా ఉందో లేదో తెలియదు.**

బస్తాల్లో జీడిపప్పు వుంది..నెయ్యిలో వేయించి నీ ఫ్రెండ్‌కి పెట్టు''

''అలాగే..అన్నయ్యా''

''రండి..ఇటు రెండు బెడ్‌రూములు న్నాయి..చూద్దురుగాని'' అప్పలకొండ కీర్తనని ఆహ్వానించాడు. హాలంతా కలియ తిరుగుతూ..ఖరీదైన వస్తువులను వింతగా చూస్తున్న కీర్తనని గమనించి పిలిచాడు.

''మీ ఇల్లు చాలా బాగుంది అప్పలకొండ గారూ..లోపల గదులు ఇంకెంత అద్భు తంగా వున్నాయో'' అంటూ ఓ గదిలోకి ప్రవేశించి ఆ గది అలంకరణకు ముగ్ధు రాలై రెండో గదిలోకి వెళ్తుండగా పైనున్న గోడమీద నుంచి ఒక పెద్ద బల్లి దబ్‌మని కీర్తన ముందు పడింది. అంతే...ఆ శబ్దా నికి కీర్తన భయంతో ఒక్క కేక వేసి అప్పల కొండ వెనుకే వస్తుంటే అతన్ని కరుచుకు పోయింది బల్లిలా.

ఊహించని ఈ హఠాత్పరిణామానికి వెనుకే వున్న అప్పలకొండ దిగ్భ్రాంతికి లోనై ఆనక ఆమె అందమైన శరీరాన్ని పొదివి పట్టుకుని, గాఢంగా కౌగిలికి హత్తుకొని ఆమె భుజం వెనుక చేతులతో తట్టాడు ''భయప డకు..నేనున్నా''నంటూ

(మరి ఇక్కడొక సిట్యుయేషన్ సాంగ్ లేకపోతే బాగోదు కదా..అందుకని ఆ సిట్యుయేషన్ సాంగ్ ఇలా అదిరిపోతుంది. పల్లవి స్విడ్జర్లాండ్‌లో.. మొదటి చరణం నెదర్లాండ్‌లో..రెండో చరణం న్యూజిలాండ్‌లో..మన మదర్లాండ్ అస్సలు పనికి రాదు. ఆ పాట ఇలా మొదలవు తుంది)

అప్పలకొండ: బల్లిమీద పడబోతే ఉలిక్కి-పడి బుల్లి

బల్లి లాగ నన్నే కరుచుకుంది జాబిల్లి


కీర్తన: ఆ బల్లి నీపు మీద ఉన్నాది బొల్లి

ఈ పిల్ల వీపు గిల్లి నువు చేసే పనులు సిల్లీ

కోరస్: లకారేలకా..లబాలబో..లబో దిబో..

ద బకుద బా..ద బాద బా..అవె్మా బాబో..''

నేతి జీడిపప్పు వేయించి బాగా కాలివున్న అట్లకాడతో వేడిగా ఇద్దరికీ కిరణ్మయి చెరొ కటి అంటించగానే ఉలిక్కిపడి కౌగిలి విడి



వడి సిగ్గుపడ్డారు అప్పలకొండ-కీర్తన.

ఈ విధంగా అనేకసార్లు కీర్తన అప్పలకొండ ఇంటికి వస్తూపోతూ ఒకసారి తొండని చూసి మరొకసారి పెరట్లో రోకలి బండని చూసి, ఇంకోసారి సాలెపురుగుని చూసి భయంతో అప్ప లకొండ బిగికౌగిట్లో చేరి ఇద్దరూ కలిసి చాలా పాటలు పాడుకోసాగారు. వీళ్ళ ప్రేమసంగతి ఇటు మురికి వాడలో, మెడికల్ కాలేజీలో..అటు బజ్జీల సంఘానికీ ఎక్కడో దూర ప్రాంతాన వుంటున్న కీర్తనని కన్నవాళ్ళకీ తెల్సిపోయింది.

★ ★ ★

''ఒరేయ్ అప్పలకొండా..నీ మొహం మండా..రారా బయటికి నీ యబ్బా'' బజ్జీల సంఘంలో ప్రత్యర్థి నాయకుడైన సింహాచలం తన అనుచరగణాన్ని వెంటేసుకొచ్చాడు.

''ఏరా నిన్న నా చేతిలో చావుదెబ్బలు తిని ఇంకా సిగ్గు రాలేదట్రా మళ్ళీ నా యింటికొచ్చి పేలుతు న్నావు'' అప్పలకొండ కోపంగా మీద కురకబో తుంటే కీర్తన కిరణ్మయి ఆపబోయారు.

''మీరుండండి మీకు తెలీదు'' అంటూ విది లించుకున్నాడు అప్పలకొండ.

''ఏంట్రా నీకు తెల్సింది..గొప్పింటి బిడ్డని నీ మాయమాటలతో మోసగించడమా? ప్రేమపే రుతో పాడు చేయడమా? ఇదిగో విఠల్ బాబు..ఈ అమ్మాయేనా?'' అంటూ ఓ యువకుడికి కీర్తనని చూపించాడు. ఆ గుంపులోంచి విఠల్‌బాబు అనబడే యువ కుడు ముందుకొచ్చి''అవును ఈ అమ్మాయే'' అన్నాడు.

''నువ్వా'' అంటూ బెదిరినట్టు చూసి అప్పలకొండ వెనుక భయం భయంగా దాగింది కీర్తన.

''ఏయ్ మిస్టర్..ఎవరు నువ్వు..ఈ ప్రాంతం వాడివి మా ఏరియాలో వాడివి కావని నీ రూపమే చెబుతోంది. ఎక్క ణ్ణుంచి వచ్చావు. కీర్తనతో నీకేం పని'' అప్పలకొండ హూంకరించాడు.

''కీర్తన ఎవరనుకుంటున్నావు..ఆమె నా కాబోయే భార్య..ఇంకా ఆమె ఎవరో తెలిస్తే కళ్ళు తిరిగి పడిపోతావు..ఆమె ఆమె..ఎవరో తెలుసా?''

''విఠల్..దయచేసి వెళ్ళిపో. నేను ఈ అప్పలకొండని ప్రేమించాను. అప్పల కొండే నా భర్త. ప్లీజ్ వెళ్ళిపో..ఇక్కడ ఏ గొడవా చెయ్యొద్దు'' అంటూ బతిమలా డుతోంది కీర్తన.

''ఏమిటి కీతూ.. ఇతను..ఇతను చెప్పింది నిజమేనా?'' నమ్మలేనట్లు చూసాడు అప్పలకొండ.

'నిజమే' అన్నట్లు చూసింది కీర్తన.

''అరే..ఈడితో మాటలేంట్రా..ఏసెయ్యండి ఎధవని'' సింహాచలం తన గ్యాంగ్‌ని రెచ్చగొట్టాడు.

ఈలోగా అప్పలకొండ మనుషులొచ్చారు. పెద్ద గొడవ మొదలయ్యింది. తన్నుకోవడం..కొట్టుకోవడం..పరిస్థితి ఎస్.ఐ.దాకా వెళ్ళింది. తర్వాత సి.ఐ..డి.ఎస్.పి..ఆఖరికి ఎస్.పి. కూడా వచ్చినా కంట్రోల్ కాలేదు. అప్పుడిక కమీషనర్ ఆఫ్ పోలీస్ భయంకర్ రాక తప్పలేదు. సి.పి.భయంకర్ అంటే అందరికీ హడల్. అలాంటి భయంకర్ సరాసరి అప్పలకొండని సమీపిస్తూనే అతన్ని చూసి నిర్ఘాంతపోయాడు.

''మీరు..మీరు'' అంటూ ఏదో గుర్తు తెచ్చుకొని అప్పలకొండని తదేకంగా చూసాడు. ఈలోపు పోలీసు అధికారులంతా గుంపుని చెదరగొట్టి తరిమేసారు. విఠల్ కీర్తనని తీసుకుపోతుంటే అప్పలకొండ అడ్డుకోబోతే భయంకర్ అన్నాడు.

## కొత్త అందం

**మాతృత్వం స్త్రీకి పరిపూర్ణత్వాన్ని ఇవ్వడమే కాకుండా ఆమె అందాన్ని కూడా పెంచుతుంది. నటి జూహీచావ్లా ఇప్పుడు ఇలాంటి పరిపూర్ణత్వంతో కూడిన అందంతో మిలమిలా మెరిసిపోతోంది. షారూక్‌ఖాన్ బర్త్‌డే సందర్భంగా అక్కడికెళ్ళిన జూహీ గురించి అంతా మాట్లాడుకున్నారట. మొన్నామధ్యే రెండో బిడ్డకు జన్మనిచ్చిన జూహీ ఇప్పుడు మునుపటికంటే ఎంతో అందంగా కన్పించింది. ప్రెగ్నెన్సీ తరువాత ఎలాంటి డైట్ తీసుకోవాలో సుచిత్రా కృష్ణమూర్తి, అల్కా శిద్వానీలతో జూహీ చర్చించిందిట. 'తీన్ దీవారిన్' చిత్రంలో జూహీ నటన కూడా అందర్నీ అలరించింది. 'ఈ చిత్రంలో నేను అసలు మేకప్ లేకుండా సహజంగా నటించాను. ఎంతోమంది నన్ను ప్రత్యేకంగా అభినందించారు' అంటూ ఆనందోత్సాహాల మధ్య సెలవిస్తోంది జూహీ.**



''మీరు ఆమెని ఆపలేరు..ఆమె ఎవరో తెల్సా?''

''ఎవరు''

''కత్తుల పానుపునే మెత్తని పరుపుగా చేసుకొని బాంబుల పెట్టెల్ని తల దిళ్ళుగా వేసుకొనే లకుముకి రెడ్డి ఏడు దొడ్డల కూతురు..ఏకైక గారాల తనయ..ఇంతకీ లకుముకిరెడ్డి ఎవరో తెలుసా?''

''తెలీదు..ఎవరైనా నాకనవసరం..నాకు తెల్సిందల్లా నా ప్రాణానికి ప్రాణమైన నా కీర్తనని లాక్కెళ్ళిపోతుంటే చేతకాని వాడిలా చూస్తూ ఊరుకోకుండా వాణ్ణి చావగొట్టి కీర్తనని దక్కించుకోవడమే'' అంటూ అప్పలకొండ విఠల్‌పై లంఘించబోతుంటే కమీషనర్ అడ్డుపడి అప్పలకొండని వారించి విఠల్‌తో కీర్తనని పంపేసాడు. అక్కడితో గొడవ సద్దుమణిగి అంతా వెళ్ళిపోయారు.

అప్పలకొండ భయంకర్‌వైపు అసహనంగా చూసాడు.

సి.పి.భయంకర్ నవ్వుతూ ''రండి..అలా యింట్లో కూర్చుని మాట్లాడుకుందాం. మీకు చాలా విషయాలు చెప్పాలి'' అంటూ అప్పలకొండ భుజంపై ఆప్యాయంగా చెయ్యివేసి ఇంట్లోకి దారితీసాడు. వెళ్ళేముందు వెర్రిమొహాలు వేసుకుని చూస్తున్న పోలీసు అధికారులందర్నీ 'మీరంతా వెళ్ళిపొండి' అంటూ పంపేసాడు. ''ఒక బజ్జీలమ్మే వాడితో ఈ మురికివాడలో ఆ ముష్టికొంపలో ఈయనగారికి మాటలేంటో'' అనుకుని బుర్ర గోక్కుంటూ పోలీసు అధికారులంతా తమ తమ విధి నిర్వహణకు వెళ్ళిపోయారు.

''కత్తులతో బ్రష్ చేసుకొని బాంబులతో ముఖం వాష్ చేసుకొనే కర్కోటకుడైన లకుముకి రెడ్డి ఎవరో తెలీదన్నారు. పోనీ మీరెవరో అదయినా మీకు తెలుసా'' భయంకర్.

''వాడెవడో నాకు తెలియజెప్పాలని..నేనెవరో నన్నే తెలుసునా అని నన్నడగడంలో మీ ఉద్దేశ్యం''

''సదుద్దేశమే..అప్పలకొండారెడ్డిగారూ''

''వ్వాట్..ఏమన్నారు.నా పేరు..''

''అవును..అప్పలకొండా రెడ్డిగారూ. నేను మిమ్మల్నే పిలుస్తున్నాను. కొత్తగా వుందా అప్పలకొండారెడ్డిగారూ''

''ఏమిటి..ఏమిటి..ఇదంతా''

''చెబుతాను అప్పలకొండారెడ్డి గారూ..అప్పుడు..అప్పుడు..మీకు ఏడేళ్ళ వయసు..''

ఎన్నాళ్ళగానో చరిత్ర మరుగున పడిపోయిన ఓ భయంకరమైన నిజాన్ని సిపి భయంకర్ చెప్పనారంభించాడు.

★ ★ ★

''అదండీ..అప్పలకొండా రెడ్డిగారూ..జరిగిన కథ..మీ తండ్రిగారైన దీన జన బంధువు అశేష ప్రజల పాలిట దేవుడూ అయిన చెకుముకి రెడ్డిగారి కోట్ల ఆస్తి పైన కన్నేసి సొంత చెల్లెలు భర్త అని కూడా చూడకుండా దారుణంగా చంపేసి తరువాత మీ తల్లిగార్ని కూడా అంతం చెయ్యాలని చూస్తే నేనే వారిని ఆదుకొని మా ఇంటికి తీసుకెళ్ళాను. కానీ ఆత్మాభిమానం గల ఆవిడ మిమ్మల్ని తీసుకొని రాత్రికి రాత్రే ఈ ప్రాంతం వదిలేసి ఎక్కడికో వెళ్ళిపోయారు. మీ తండ్రిగారైన చెకుముక్కి రెడ్డిగార్ని ముమ్మూర్తులా పోలి..వారి చెవి ముక్కు కళ్ళు చెక్కమొహంతో అచ్చుగుద్దినట్టుగా అలాగే మీరూ వుండడం చూసి పరిస్థితి అర్థం చేసుకున్నాను. ఆనాడు మిమ్మల్ని నాతోపాటే బాగా చదివించి కలెక్టర్ని చేద్దామని..మీ తండ్రిగారి ఋణం కొంతైనా తీర్చుకుందామని ఆశ పడ్డాను. ఎందుకంటే ఒక అనాథ అయిన నన్ను చేరదీసిన మహామనిషి మీ తండ్రిగారు. ఆనాడు మీ నాన్నగారే నన్ను తీర్చిదిద్దకపోతే నేడు నేను ఈ స్థితిలో ఉండేవాడిని కాను. అయితే ఒక్క విషయం.. భగవంతుడు దయామయుడు. నేను

మిమ్మల్ని కేవలం కల్టక్టర్‌ని మాత్రమే చెయ్యగలను. కానీ మీరు స్వయంకృషితో రెండు చేతులా సంపాదిస్తూ అంతకన్నా ఎక్కువే ఆర్జించారు..సంతోషం..''

''హు..సంతోషం..ఎక్కడుంది సంతోషం..ఆ లుచ్ఛానాయాల లకుముకి రెడ్డి అంతు చూడనిదే..నా ముఖంలో సంతోషం ప్రశ్నేలేదు. వాణ్ణి నిలువునా చీరేస్తాను'' అంటూ అప్పలకొండారెడ్డి ఆవేశంగా లేచాడు.

## వివాదం

**సినిమా నిర్మాణం ఎంతో టెన్షన్‌తో కూడుకున్నది. ఒక సినిమా ప్రారంభమై విడుదలయ్యేదాకా అంతా ఉత్కంఠే. ఈ నేపథ్యంలో ఎలాంటి వివాదాలు చోటుచేసుకుంటాయో ఎవరికీ తెలియదు. ఇంద్రకుమార్ కొత్త చిత్రం 'మస్తీ'కి, బోనీ కపూర్ 'నో ఎంట్రీ'కి చాలా పోలికలున్నాయంటున్నారు. ఇదిలా ఉంటే ఈ చిత్రాల గురించి ప్రస్తావించినప్పుడు 'ఆ వివాదాల గురించి నాకేమీ తెలియదు. ఈ సినిమాలో నా పాత్ర నాకు సంతృప్తినిచ్చింది. ఈ చిత్రంతో పాటూ నేను బరదాస్త్, రాత్ అఖేలి హైలలో కూడా నటిస్తున్నాను. ఎన్ని వివాదాలొచ్చినా తన నటనలో మార్పు ఉండదని ఘంటాపథంగా చెబుతోందీ భామ.**

''వద్దుసార్..అంత ఆవేశం పనికి రాదు. జాగ్రత్తగా ఆలోచించి ముందడుగు వేయాలి. ఆ లకుముకిరెడ్డి చాలా ప్రమాదకరమైన విషజంతువు. ఎలాగైనా ఆ కోట్ల ఆస్తి మీ పరం కావాలి''

''హే..కోట్ల ఆస్తి ఎవడిక్కావాలి. ఆ ఆస్తి వాణ్ణే తినమను. నాకక్కర లేదు. నా బజ్జీల బండిమీద నేనే కోట్లు గడించాను. ఎవడిక్కావాలి కోట్లు. నాక్కావలసింది నేను ప్రేమించిన నా కీర్తన. కీర్తన నా మరదలు అంటే నాకు ఎంతో సంబరంగా వుంది. నా నుంచి నా కీర్తనని ఎవరు విడదీసినా నేను సహించేది లేదు. ఒరేయ్..లకుముకి రెడ్డి నువ్వు నా చేతిలో అయిపోయావురో రేయ్'' అప్పలకొండారెడ్డి వీరావేశం చూసి భయంకర్ అతన్ని శాంతింపచేయడానికి చాలా కష్టపడవలసి వచ్చింది. కిరణ్మయి అయితే జడుసుకుంది.

లేడిపిల్లలా బెదిరిన కిరణ్మయిని చూసి భయంకర్ అప్పలకొండారెడ్డితో ''అప్పలకొండారెడ్డి గారూ..నాకు తెలిసి మీ అమ్మానాన్నలకు మీరొక్కరే సంతానం..మరి ఈమె చూస్తే మీ చెల్లెలు అంటున్నారు'' అంటూ సంశయంగా చూసాడు.

''అదా సంగతి..చెబుతాను.చిన్నప్పుడే మా అమ్మ నాతోపాటు ఈ ప్రదేశం వచ్చి జంతికలు అమ్ముకుంటూ నన్ను పెంచసాగింది. ఒకరోజు కుప్పతొట్టెలో అనాథలాపడి వుండి గుక్కపట్టి ఏడుస్తున్న ఓ పసిపిల్లని చూసి జాలిపడి ఇంటికి తెచ్చి 'నీ చెల్లెలురా బాబూ..కిరణ్మయి' అంది. అంతే అప్పట్నుంచి ఇద్దరం ఒకే తల్లి పిల్లల్లా కలిసి పెరిగాము.. కొన్నాళ్ళకు ఆ మహాతల్లి ఈ లోకాన్ని విడిచిపెట్టి మమ్మల్ని అన్యాయం చేసి వెళ్ళిపోయింది. ఇక తరువాత కథ అందరికీ తెల్సిందే''

కన్నీళ్ళతో తడిసిన మొహాన్ని సి.పి.భయంకర్ తన ఖాకీ చొక్కాతో తుడుచుకు న్నాడు.



''అయితే అన్నయ్యా..నేను నీ చెల్లెల్ని కానా..నువ్వు నా అన్నయ్యవి కావా..అయ్యో..అయ్యో..హే భగవాన్'' అంటూ కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న కిరణ్మయిని గభాల్న కౌగిలించుకుని ''అమ్మా..చెల్లెమ్మా అంత మాట అనకమ్మా. నువ్వు ఎప్పటికీ ఎన్ని జన్మలకైనా నా చెల్లివే..నేను నీ అన్నయ్యనే''

వాళ్ళిద్దరూ కౌగిట్లో గట్టిగా కరుచుకొని చాలాసేపు తన్మయంగా ఉండిపోవడంతో ఘాటైన వారి అనుబంధానికి సి.పి. భయంకర్ బావురుమన్నాడు.

బావురుమన్న ఆ శబ్దానికి ఈ లోకంలోకి వచ్చి కీర్తన గుర్తొచ్చి..తమ కుటుంబానికి లకుముకి రెడ్డి చేసిన ఘోరమైన అన్యాయం గుర్తొచ్చి మళ్ళీ ఆవేశంతో రగిలిపోయాడు అప్పలకొండ. ది గ్రేట్ అప్పలకొండారెడ్డి.

''అప్పలకొండారెడ్డిగారూ..ఇలాంటి విషయంలో అస్తమానం ఆవేశం కూడదు. ఆలోచనలతో సాధించాలి. ముందు మీ జన్మస్థలమైన మీ ప్రాంతం ప్రజల్ని కూడగట్టండి. మీ నాన్నగారి లాగానే ముమ్మూర్తులా మీరు వుండడంతో తప్పక ప్రజలు మిమ్మల్ని గుర్తించి మీకు అండగా వుంటారు. ఆ ప్రజాబలంతో అప్పుడు లకుముకిరెడ్డిని లొంగదీసుకోవడం ఏమంత కష్టం కాదు.''

''నిజమే..మీరు చెప్పింది. చెప్పండి నన్నేం చెయ్యమంటారు?''

''అది అలా అన్నారు బాగుంది. మీ స్వగ్రామమైన దిబ్బలదొడ్డిలో తాగడానికి నీరులేక వర్షాలు పడక పంటలు ఎండిపోయి ప్రజలు నానా కష్టాలూ పడుతున్నారు. కాబట్టి మీరు వర్షాలు కురిసేలా..ఒక మహా కార్యం చేయాలి''

''ఓస్..అదెంతసేపు చిటికెలో పని''

''ఏం చేస్తారు''

''కప్పలపూజ..దెబ్బకి వర్షాలు పడాల్సిందే''

★ ★ ★

దిబ్బలదొడ్డిలో అప్పలకొండారెడ్డి చేసిన కప్పల పూజకి విశేషమైన స్పందన లభించింది. చెకుముకిరెడ్డికి జెరాక్సు కాపీలా వున్న అప్పలకొండారెడ్డిని చూడగానే ప్రజలంతా అతని పక్షాన చేరి కొండంత మద్దతునిచ్చారు. కప్పలపూజ పూర్తికావస్తుండగానే చిన్న చిన్న చినుకులతో మొదలయి కుండపోతగా వర్షం కురిసింది.

అప్పలకొండ: బెక బెక మని కప్పలే అరవగా
చక చక మని చినుకులే కురవగా

అడుక్కునే వాళ్ళ బొచ్చులే నిండగా
అట్టడుగు వాళ్ళకి ఈరోజే పండగా
బృందం: లక్కారే లక్కోరో నంగిరి టింగరి మా హీరో
బక్కారే బక్కోరో లంగిడి జింగడి రారారో

అంటూ అంతా ఆనందతాండవం చేస్తూ పాడుకున్నారు ప్రజలు.

కప్పలపూజ విజయవంతం కావడం..వర్షాలు భారీగా కురిసి పంటపొలాలు పూర్తిగా తడిసి పచ్చగా కళకళలాడ్డంతో దిబ్బలదొడ్డిలో ప్రజలంతా అప్పలకొండారెడ్డిని పైకెత్తి జైకొట్టి మా నాయకుడు మా దేవుడు అన్చెప్పి జయ జయ ధ్వానాలు చెయ్యడం చూసి లకుముకిరెడ్డికి ముచ్చెమటలు పోసాయి. ఇక ఇలాగే వదిలేస్తే తన ఉనికికే ప్రమాదమని ఏనాటి చెల్లెలి కొడుకో ఈనాడు ఇలా అప్పలకొండారెడ్డిగా తన వూర్లో ప్రత్యక్షమవడమే కాకుండా తనని నామరూపాలు లేకుండా చెయ్యడానికే ప్రజల అండదండలు సంపాదించాడని తెలిసి..ఆగ్రహంతో రగిలిపోయి అప్పలకొండారెడ్డిని లేపెయ్యడానికి మనుషుల్ని పురమాయించాడు.

అప్పలకొండ స్వయానా తన బావ అని తెలిసి ఆనందంతో గంతులేస్తూ దొడ్డిదారిన గడ్డివాము దగ్గర అప్పలకొండని కలిసింది కీర్తన.

(ఇక్కడొక స్పీడ్ సాంగ్ ఇలా పెట్టుకోవచ్చు)
అప్పలకొండ: మరదలివే నీ జిమ్మడా..
మరీ మరీ మీదపడి తగులుకోకు ఎడాపెడా
కీర్తన: బావయ్యవిలే ఓ పిల్లడా..
భలేభలే మోజుపడి దులుపుకోరా చడామడా
ఇద్దరూ: ఈడొస్తే ఇంతేలే ఒకటే గడబిడ
గోడేదూకి రావాలంటే గుండెలే దడ దడ

పొలం గట్లంట చెట్లంట పుట్లంట తిమ్మిరి తిమ్మిరిగా తిక్కతిక్కగా పాడుకొని వస్తుంటే లకుముకిరెడ్డి మనుషులు దారికాచి అడ్డగించారు. కీర్తనని ఇంటికెళ్ళిపొమ్మని చెప్పి అప్పలకొండారెడ్డి ఒక్కడూ ఆ కొండల్లాంటి వందమంది రౌడీల్ని అవలీలగా చితక్కొట్టి సరాసరి లకుముకి రెడ్డి ఇంట్లోకి దూసుకెళ్ళాడు అప్పలకొండారెడ్డి. ఊరు ఊరంతా ఈ విషయం తెల్సి జనం ప్రభంజనంలా తనవెంట రాగా వాళ్ళందర్నీ బయటే వుండమని చెప్పి అప్పలకొండారెడ్డి తను ఒక్కడే గేటు తీసుకెళ్ళి..

''ఒరేయ్ లకుముకిరెడ్డీ..నేనేరా నీ కూతురికి కాబోయే మొగుణ్ణొచ్చా..నీ యింటి గేటు తీసా..నీ పెరటి లోగిల్లో కాలేసా..నీ యింట్లో కొచ్చా..నీ ముందుకొచ్చా..నీ మూతి మీద మీసమే వుంటే రారా బయటికి''

లకుముకి రెడ్డి తన అంగరక్షకులతో ఇంట్లోంచి బయటికొచ్చాడు.

''అరె పోరా బచ్చా..కత్తులతో నిత్యం కోలాట మాడుకొనే ఈ లకుముకి రెడ్డితో నీకేంటిరా..బాంబుల మధ్య గడుపుతూ నాటు బాంబుల్ని బూరల్లా ఊదుతూ నాదస్వరం పాడుకునే ఈ లకుముకి రెడ్డితోనా నీ సాహసం..పోరా పోయి బజ్జీలమ్ముకో..ఫో''

''ఏంట్రా కూసావ్..నా చిన్నప్పుడే ఈ గడ్డమీదే మూడేళ్ళ వయసులోనే బాంబులతో ఫుట్‌బాల్ ఆడానురా..ఆరేళ్ళకే మా తండ్రిగారి ఒళ్ళో బాంబు చుట్టడం నేర్చానురా..కత్తులతో కాదురా కట్ డ్రాయర్‌తో చంపేస్తా''

ఈలోగా లకుముకిరెడ్డి సైగ అందుకొని ఓ రౌడీ అప్పలకొండారెడ్డి మీద చెయ్యి వెయ్యబోయాడు.

''రేయ్..చెల్లితోడు చెయ్యేస్తే చీరేస్తా..చివరికంటా నరికేస్తా''

''ఒరే..వీడికిలా కాదు..బస్తాల్లో నాటు బాంబులు తీసి విసరండ్రా'' లకుముకి రెడ్డి ఆదేశాలిచ్చాడు తన మనుషులకు.


''మిస్టర్ లకుముకిరెడ్డీ..ఖబడ్దార్..నీకు పై నుంచి బాంబులెయ్యడం మాత్రమే తెలుసు. కానీ నాకు వాటిని ఎలా తిరిగి నీ పైకి తిప్పికొట్టాలో బాగా తెలుసు'' అంటూ తొడగొట్టి ''రారా దమ్ముంటే'' అంటూ సవాల్ విసిరాడు. జనం ఈలలు వేస్తుంటే మళ్ళీ తొడకొట్టబోయాడు కానీ అక్కడ సెగ్గడ్డలు గుర్తొచ్చి మానేసాడు.

ఇటు అప్పలకొండకూ అటు లకుముకి రెడ్డి మనుషులకు మధ్య భీకర పోరాటం మొదలయ్యింది. లకుముకి రెడ్డికి చెందిన మనుషులు కత్తులతోనూ నాటు బాంబులతోనూ తుపాకులతోనూ పెద్ద పెద్ద గునపాలతోనూ దాడి చేసారు. వాళ్ళందర్నీ ఎడం చేత్తో చావ చితక్కొట్టి తలలు నరికి..చేతులు విరక్కొట్టి అప్పలకొండారెడ్డి ఒక్కడే వేయి సింహాలుగా విజృంభించి నానా బీభత్సం చేసి శతృసంహారం గావించగా చివరికి లకుముకి రెడ్డి ఒంటరిగా మిగిలి భయంతో జీపెక్కి పారిపోతుండగా అప్పలకొండారెడ్డి వెంటాడి పట్టుకొని అతడిపై లంఘించి ఘీంకరించి తన వజ్రాయుధమైన బజ్జీలు కోసే కత్తితో లకుముకి రెడ్డి పొట్టలో పొడిచి చంపేసాడు. ఇన్నాళ్ళూ తమ కష్టాల్ని దోచి తమని అనేక రకాలుగా హింసించిన లకుముకిరెడ్డి పీడ విరగడైనందుకు ప్రజలంతా ఎంతో సంతోషించి అప్పలకొండారెడ్డిని నించున్నపళంగా అమాంతం ఎత్తి కుదేసి 'అప్పలకొండారెడ్డికి జై..దిబ్బలదొడ్డి బెబ్బులికీ జై' అంటూ ఆనందంగా వెర్రి గంతులు వేసారు.

అటు పిమ్మట డాక్టర్ కీర్తనకి అప్పలకొండారెడ్డికి మరియు కమీషనర్ ఆఫ్ పోలీస్ భయంకర్‌కి డాక్టర్ కిరణ్మయికి పెళ్ళి జరగడంతో శుభం కార్డు పడి ఎట్టకేలకు ఎంతో బరువైన ఈ కథ 'బ్రతుకుజీవుడా' అంటూ తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది.

★ ★ ★

(అయ్యా..ఈ కథ నచ్చి ఎవరైనా సినిమా తీస్తానంటే నాకేమీ అభ్యంతరంలేదు. కానయితే ప్రేక్షకులారా..క్షమించండి..ప్చ్!)



## కనువిందు

అగ్రతారలు ఒకేచోట కన్పిస్తే చూపరులకు కనువిందే. సినిమా ఫంక్షన్లతో పాటూ తారలు విరివిగా పాల్గొనే ప్రత్యేక కార్యక్రమాల్లో ఎప్పుడు ఎవరు కలుసుకుంటారో ఎవరికీ అర్థంకాదు. ఈమధ్య ముంబయ్‌లో ఓ కేఫ్ ప్రారంభోత్సవంలో తారలు రవీనాటాండన్, మనీషాలు హాజరయ్యారు. వారిద్దరూ ఎంతో కలివిడిగా కలిసిపోయి మనసువిప్పి మాట్లాడుకున్నారు. వీరితో పాటూ పారిశ్రామిక వేత్తలు, పాత్రికేయులు కూడా హాజరయ్యారట. అక్కడికొచ్చిన జనం రవీనా, మనీషాల మైత్రిని చూసి ఎంతో ఆనందించారట. వీరిద్దరూ ఇక్కడ కలిసినట్టే ఏదైనా ఓ సినిమాలో కలిసి నటిస్తే చూడాలని ఉందంటూ తమ ఆకాంక్షని వ్యక్తం చేస్తున్నారు. వింటున్నారా రవీ, మనీషా!